بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحْمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 17.02.2017 (Telugu)**

**నిన్ను నమ్మేవారికి నీ తిరస్కృతులపై ప్రళయ దినము వరకు అల్లాహ్ తఆలా విజయము నొసంగును. ఒక రోజు ప్రవక్తల పేరును నాకు పరోక్షముగా ఇచ్చునని ఇందులో సంజ్ఞ గలదు. ఎందుకనగా జమాఅతే ఖలీఫా జీవితము. మరణించిన తరువాత ప్రవక్తల లేదా వారి ఛాయల జమాఅతే కొనసాగును. ప్రవక్తల ఛాయ రూపంలో ఖిలాఫత్ తరువాత నాకు మరో పదవి లభించునని کَفَرُوا అను పదములో కూడ సంజ్ఞ గలదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు దైవవాణీలు, సత్స్వప్నముల ఆధారముగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. గొప్ప స్థాయి, పదవి**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 17.02.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ఫిబ్రవరి 20వ రోజు జమాఅత్‌లో ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణీగా ఖ్యాతిచెందినట్లు మనకు తెలుసు. ఇదొక మహా గొప్ప భవిష్యవాణి. ఇందులో ఒక గొప్ప కుమారుడు జన్మించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వార్తనందించబడెను. వారి అనన్య ప్రత్యేకతలు ప్రస్తావించబడినవి. అతడు సుదీర్ఘ వయసు పొందునని కూడ వార్త యుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం స్థాపించిన జమాఅత్ ముస్లిహ్ మౌవూద్ కాలములో అసాధారణ అభివృద్ధి చెందునని భవిష్యవాణి యుండెను. హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ అల్ ముస్లిహుల్ మౌవూద్ 52 సంవత్సరముల ఖిలాఫత్ కాలములో ఈ భవిష్యవాణి భాగములన్నియు అక్షరాలా పూర్తి అయినట్లు అహ్మదియ్య జమాఅత్ చరిత్ర సాక్ష్యముగా నిలిచినది. ఒక నీతిమంతునికి, ఆధ్యాత్మిక దృష్టిగల వ్యక్తికి ఈ ఒక్క భవిష్యవాణియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు ఒక్క బలమైన సాక్ష్యమగును. మూడు రోజుల తరువాత ఫిబ్రవరి 20 వచ్చును. నేడు నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు వాక్యములలోనే ఈ విషయము గురించి కొన్ని పంక్తులను ప్రవేశపెట్టెదను. సత్యాత్మతో సత్కరించు విషయము వారి ఉనికిలో పూర్తి అయిన విషయమును ఇవి వివరించును. 1914 సం॥లో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్‌ను అల్లాహ్ తఆలా ఖిలాఫత్ ఆస్థానముపై కూర్చోబెట్టెను. ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణిలోని విషయములన్నియు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఉనికిలో పూర్తి అయినట్లు మనకు కనిపించుచున్నది. అప్పుడు కూడ వారే ముస్లిహ్ మౌవూద్ అని జమాఅత్ విద్యావంతులు, జమాఅత్ సభ్యులు భావించుచుండిరి. 1944 సం॥ వచ్చే వరకు వారు స్వయముగా ఈ విషయమును ప్రకటించలేదు. వారు తమ ఒక సత్య స్వప్నము వలన తానే ముస్లిహ్ మౌవూద్‌నని ప్రకటించుకొనిరి. ఈ ప్రకటన చేయుటకు నా స్వభావము ప్రకారము నేను ఇబ్బందిగా చాలా భారముగా భావించుచున్నాను. నేను ముస్లిహ్ మౌవూద్ అయినచో, భవిష్యవాణి నాలో పూర్తి అయినచో సరే. ఇందుకు విడిగా ప్రకటన చేయాల్సిన అవసరం లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చూపించిన తరువాత ప్రచురించిన ముస్లిం సమాజ సంస్కర్తలలో ఎందరు ప్రకటించుకొన్నారని ప్రజలకు సమాధానమిచ్చుచు వారొక సందర్భమున తెలిపిరి. కనుక ప్రవక్త కాని వారు ప్రకటించుకొనుట అనివార్యము కాదు. ప్రవక్తల గురించియే భవిష్యవాణీలలో ప్రకటించుట తప్పనిసరి. ప్రవక్త కాని వారి కార్యమును మాత్రమే చూడవలెను. కార్యము పూర్తి అయినట్లు కనిపించినచో ప్రకటన అవసరం లేదు. వ్యతిరేకుల ఇటువంటి మాటల వలన కూడ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇందులో ఎలాంటి అవమాన పడే విషయము లేదు. ప్రపంచ దృష్టిలో మానవుడు నీచునిగా భావించబడినను దేవుని తరపున లభించినదే నిజమైన గౌరవము. వ్యక్తి అల్లాహ్ తఆలా మార్గములో నడిచినచో అతని ఆస్థానములో అతనికే గౌరవము లభించును. ఎవరైనా అసత్యమాడి తన ప్రకటనను నిరూపించి, తన తెలివి తేటల వలన ప్రజలలో విజయము సాధించినను అల్లాహ్ తఆలా ఆస్థానములో అతనికి గౌరవము లభించదు. అల్లాహ్ తఆలా ఆస్థానములో గౌరవము లభించని వ్యక్తి బాహ్యముగా ఎంత గౌరవము పొందినను అతడు పోగొట్టుకున్నాడు తప్ప ఏమియును పొందలేదు. తుదకు ఒక రోజు అతడు అవమానాకి

గురి అగును. కనుక ఇహ పరలోక కార్యములలో సదా సత్యమునే అవలంభించుము. అల్లాహ్ తఆలా కొరకు నష్టపోయిన వ్యక్తి వాస్తవానికి లాభము పొందును. దీని గురించి ఒక ప్రాథమిక సూత్రమును వారు తెలిపిరి. ఏ సత్యముతో అల్లాహ్ తఆలా యున్నాడో, దేనిని అల్లాహ్ తఆలా సత్యముగా భావించుచున్నాడో దానిని అల్లాహ్ తఆలా ఆచరణాత్మకముగా నిరూపించును. ఇందుకు దావా లేదా ప్రకటన చేయాల్సిన అవసరం లేదు. అల్లాహ్ తఆలా కోరినచో ప్రకటన కూడ అగును. ఒకరు అల్లాహ్ తఆలా ఇష్టానుసారము అల్లాహ్ తఆలా తరపున పని చేయుచున్నాడా లేదా అని పరిశీలించుటకు అల్లాహ్ తఆలా సహాయములను పరిశీలించవలెను. ప్రకటించుమని అల్లాహ్ తఆలా వారిని ఆదేశించినప్పుడు నేనే ముస్లిహ్ మౌవూద్‌నని వారు ప్రకటించారు. ఈ ప్రకటన చేయగా అహ్మదీయులు ఆనందించగా తిరస్కృతులు విమర్శలు కూడ చేయడం మొదలు పెట్టిరి.

1945 వార్షిక సభలో 27 డిసంబర్ తేదీనాటి ఉపన్యాసములో వారు మౌల్వీ ముహమ్మద్ అలీ వాక్యముపై ఇట్లనిరి. నేను ముస్లిహ్ మౌవూద్‌నని ప్రకటించినప్పుడు మౌల్వీ సనావుల్లాహ్ గారు విమర్శించినట్లే మౌల్వీ ముహమ్మద్ అలి గారు కూడ విమర్శించసాగిరి. నేను స్వప్నము లేదా దైవవాణిని వినిపిస్తాను. అల్లాహ్ తఆలా సంజ్ఞ చేసినప్పుడు ప్రకటిస్తాను. కాని మౌల్వీ ముహమ్మద్ అలి గారు పోటీగా స్వప్నము లేదా దైవవాణి ప్రవేశపెట్టరు, పెట్టలేరు కూడ. దైవవాణి కానప్పుడు ఎలా ప్రవేశపెట్టగలరు. వారి దగ్గర విమర్శలు తప్ప మరేమియును లేవు. వారు విమర్శలు కూడ చేయనిచో పోటీ ఎలా పడగలరు. హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ మూసా, హజ్రత్ ఈసా శత్రువులు కూడ దైవవాణి కాదని వారిని తిరస్కరించలేరు. ఎందుకనగా వారి కంటే ముందు కూడ ప్రవక్తలకు దైవవాణి అందేది. వారీ విషయమును విశ్వసించేవారు. కనుక ఈ పవక్తలను నిరాకరించేవారు దైవవాణి అవతరించదని నిరాకరించలేరు. తమ మాటను సరియైనదని నిరూపించుకొనుటకు, ఆయా ప్రవక్తలను ఎదురించుటకు వారి దైవవాణి కల్పితమని అనేవారు. ఇదే విధముగా నా దైవవాణీలు అసత్యమని నేడు మౌల్వీ ముహమ్మద్ అలి గారంటున్నారు. కాని అల్లాహ్ తఆలా వారికి సత్య దైవవాణీలు ఎందుకు చేయడం లేదు ? తద్వారా మౌల్వీగారు సత్యులని నేను అసత్యుడని స్పష్టమైపోవును. వారిట్లనిరి. ఒక వ్యక్తి రాత్రింబవళ్లు అల్లాహ్ తఆలా ప్రాణులను మార్గభ్రష్టులను చేయుచున్నాడు, రాత్రింబవళ్లు అతని దాసులను మోసము చేసి తప్పు దారి పట్టించుచున్నారు. అయినను అల్లాహ్ తఆలాకు పౌరుషం రాకపోవడం ఆశ్చర్యము కలిగించుచున్నది. మౌల్వీ గారు నిశ్చయముగా అల్లాహ్ తఆలా సామీప్యము నుండి చాలా దూరమున్నారని అల్లాహ్ తఆలా స్పష్టముగా తెలిసినందుకే అతనికి పౌరుషం రావడం లేదు. అందుకే అల్లాహ్ తఆలా వారికి దైవవాణి అందించడం లేదు. వాస్తవముగా సత్యమును మొదటి నుండే నిరాకరింతురు.

ఇప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారి కొన్ని దైవవాణీలు, సత్యస్వప్నములను నేను ప్రస్తావించెదను. తాను ముస్లిహ్ మౌవూద్‌నని ప్రకటించిన సందర్భమున వారు వీటిని ప్రస్తావించిరి. వారిట్లనిరి.

ఈ పదవి వైపు సంజ్ఞ చేయు ప్రథమ విషయము నాకందిన ఒక దైవవాణిలో గలదు. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జీవితములో నాకందినది. నేను వెళ్లి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వినిపించితిని. దానిని తమ దైవవాణీల కాపీలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాసుకొనిరి. దానిని గతములో ఖిలాఫత్ గురించి మాత్రమేనని భావించేవాడిని. కాని అల్లాహ్ తఆలా తరపున నాకు లభించబోవు నా ఈ పదవి గురించి ఈ దైవవాణిలో సంజ్ఞ గలదని ఇప్పుడు నాకు ఆలోచన కలుగుచున్నది. ఆ దైవవాణి ఇట్లు గలదు. إِنَّ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَى يَوْمِ الْقِيَامَةِ అనగా నిశ్చయముగా అల్లాహ్ తఆలా నీ అనుచరులకు నీ వ్యతిరేకులపై ప్రళయ దినము వరకు విజయమందించును. ఈ భవిష్యవాణి పూర్తి అయ్యే విధానము గురించి ఇందులో సంజ్ఞ గలదు. ఎందుకనగా ఈ దైవవాణి హజ్రత్ మసీహ్ నాస్రికి అయినది. అది పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ప్రస్తావించబడినది. కాని అక్కడ ఈ అక్షరములు గలవు. وَجَاعِلُ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَى يَوْمِ الْقِيَامَةِ ఈ దైవవాణి ఇక్కడ ఇట్లు గలదు. إِنَّ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَى يَوْمِ الْقِيَامَةِ దీని కారణమేమనగా మూస్వీ పరంపరలో చివరి ప్రవక్తగా హజ్రత్ మసీహ్ నాస్రి దావా చేసిరి. ఇటువంటి దావా గురించి మొదట ప్రజలు వ్యతిరేకత వ్యక్తపరుస్తారు. చాలా కాలము తరువాత ఆ ప్రవక్తను వారు విశ్వసించుతారు. కాని ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి గల వ్యక్తిని అల్లాహ్ తఆలా మొదట ఖలీఫా చేయదలచెను. ఖలీఫాకు వెంటనే సిద్ధమైన జమాఅత్ లభిస్తుంది. అందుకే ఇక్కడ جَاعِلُ الَّذِينَ అను భాగము అవసరం లేదు. కనుక إِنَّ الَّذِينَ اتَّبَعُوكَ فَوْقَ الَّذِينَ كَفَرُوا إِلَى يَوْمِ الْقِيَامَةِ చెప్పి అల్లాహ్ తఆలా ఒక రోజు నీకు సిద్ధమైన జమాఅత్ లభించును, అనంతరం ఆ జమాఅత్ సంబంధమును నీతో దృఢపరచుచు పోవును. తుదకు ఒక రోజు ఆ జమాఅత్ నీకు ప్రతిరూపముగా మారును. కొందరు నీకు వ్యతిరేకులుగా కూడ మారుదురు. కాని నీ బైఅత్ చేయు

వారికి నీ తిరస్కృతులపై ప్రళయ దినము వరకు విజయమందించును. నీవు ఇమామ్ కాగానే ఈ విజయము మొదలగును. అనగా ఈ జమాఅత్ నీకు అప్పగించబడిన రోజు నుండే నిన్ను విశ్వసించేవారికి నీ వ్యతిరేకులపై విజయము మొదలగును. కనుక ఇలాగే జరిగినట్లు మీరు చూడవచ్చును. హ్రజత్ మసీహ్ నాస్రి అలైహిస్సలాం జమాఅత్‌నకు 3 వందల సం॥ల తరువాత విజయము లభించినది. కాని ఖిలాఫత్ కొరకు నన్ను అల్లాహ్ తఆలా నిలబెట్టిన కొన్ని వారములలోపే నాకు వ్యతిరేకంగా నిలబడిన, నా పదవిని తిరస్కరించుచున్న వారు అనగా పైఘామీయులపై నాకు, నా అనుచరులకు విజయమందించడం మొదలు పెట్టెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ విజయము దిన దినము పెరుగుచున్నది. ఒక స్వప్నమును నమ్ముకున్నారని పైఘామీయులు అంటున్నారు. వారిట్లనిరి. అది స్వప్నము కాదు. ఎందుకనగా అందులో అక్షరములు కూడ గలవు. కాని నేను పైన వ్రాసిన దైవవాణి 40 సం॥లు పాతది. నేనొక జమాఅత్‌నకు ఇమామ్ అగుతానని అల్లాహ్ తఆలా నాకు తెలిపెను. కొంత భాగము నన్ను వ్యతిరేకించును. కాని అధికులు నా వెంట యుందురు. ఖిలాఫత్‌తో ముడిపడియున్న వారికి అల్లాహ్ తఆలా ప్రళయ దినము వరకు ఇతరులపై విజయమందించును. ఒక రోజు ప్రవక్తల అనగా మసీహ్ నాస్రి, ముహమ్మదీయ మసీహ్ నామము పరోక్షముగా నాకు లభించునని ఇందులో వార్త గలదు. ఎందుకనగా ఖలీఫా జమాఅతే అతని జీవితమగును. మరణించిన తరువాత కేవలం ప్రవక్తల లేదా వారి ఛాయరూపుల జమాఅత్ మాత్రమే కొనసాగును. ఇదే విధముగా كفروا అక్షరములు కూడ ఖిలాఫత్ తరువాత నాకొక పదవి లభించును, అది ప్రవక్తల ఛాయరూపముగా యుండునని ఇందులో సంజ్ఞ గలదు. سُبُحَانَ اللهِ لَا يُسْئَلُ عَمَّا يَفْعَلُ (అల్లాహ్ పవిత్రుడు. అతను చేసిన దాని గురించి అతన్నెవరు ప్రశ్నించలేరు.)

మరల వారిట్లనిరి. రెండవ సత్యస్వప్నము నాకిట్లు కలిగెను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జీవితములోనే నేను చూచితిని. అది కూడ ఈ పదవినే సూచించును. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం యుండే గది నుండి నేను బయటికి వచ్చుచున్నట్లు నేను చూచితిని. బయట వరండాలో రాగానే అక్కడ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూర్చొని యున్నారు. అప్పుడక్కడ ఒక వ్యక్తి ఇట్లనుచు నాకొక పార్సల్ ఇచ్చెను. ఇందులో కొంత నీకు మరి కొంత హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొరకు గలదు. స్వప్నములోనే ఆ పార్సల్ పైన వ్రాసిన చిరునామా చూడగా అక్కడ కూడ నాకు రెండు పేర్లు కనిపించుచున్నవి. చిరునామా ఇట్లు వ్రాసి యున్నది. ముహ్‌యుద్దీన్, ముయీనుద్దీన్. వారిట్లనిరి. వీటిలో ఒక పేరు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంది మరొకటి నాదని నేను స్వప్నములోనే ఊహించుకుంటున్నాను. అప్పుడు నేను బాలున్ని కనుక హ్రజత్ ముహ్‌యుద్దీన్ ఇబ్నె అరబి పేరు నేను వినలేదు. కేవలం ఔరంగజేబ్ పేరు ముహ్‌యుద్దీన్ అని నాకు తెలుసు. అందుకే ముహ్‌యుద్దీన్ అనగా నేను. భారత దేశములో ముయీనుద్దీన్ చిష్తి గారు ఒక గొప్ప సత్పురుషులుగా గడిచిరి. కనుక ముయీనుద్దీన్ అనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అని భావించితిని. హ్రజత్ ముహ్‌యుద్దీన్ ఇబ్నె అరబి కూడ ఒక గొప్ప సత్పురుషులుగా గడిచిరని నాకు తరువాత తెలిసినది. అందుకే ధర్మమును సజీవము చేసిన ముహ్‌యుద్దీన్ అనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అని, ధర్మమునకు సహకరించిన ముయీనుద్దీన్ నేనని భావించితిని. ధర్మమును జీవింపజేసినవారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం. ధర్మమునకు సహకరించిన వ్యక్తిని నేను.

మరల వారిట్లనిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతిచెందిన తరువాత ఇదే తరహాలో నాకందిన మూడవ దైవవాణి ఇట్లు గలదు. اِعْمَلُوْا آلَ دَاوٗدَ شُكْرًا అనగా ఓ దావూద్ సంతానమా! అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచు అతని ఆదేశములను పాటించుము. ఈ దైవవాణి ద్వారా اِعْمَلُوْا అని తన ఇష్టము ప్రకారము పాటించాలని మమ్ము ఆదేశించెను. దావూద్ సంతానమని నన్ను హ్రజత్ సులెమాన్ అలైహిస్సలాంతో పోల్చెను. హ్రజత్ దావూద్ అలైహిస్సలాం తరువాత హ్రజత్ సులెమాన్ అలైహిస్సలాం ఖలీఫా అయిరి. వారు వారి కుమారులు కూడ. వారిట్లనిరి. నేను నా మిత్రులతో దీనిని ప్రస్తావించినప్పుడు వారు మృతి చెందినారనే విషయమును నేను మరచిపోయి వెంటనే పరుగెత్తికెళ్ళి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో దీనిని ప్రస్తావించాలనే తాపత్రయము నాకు కలిదినది.

మరల వారిట్లనిరి. ఈ స్వప్నమును ధృవీకరించిన మరో సాక్ష్యము నాకందిన మరో సత్యస్వప్నము గలదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైతుద్దుఆలో కూర్చొని నేను దుఆ చేయుచున్నట్లు నేను చూచితిని. అకస్మాత్తుగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇబ్రాహీమ్ అని నాకు తెలపబడెను.

ఈ సమాజములో ఇంకా అనేక ఇబ్రాహీములు జరిగినారని నాకు తెలుపబడెను. హజ్రత్ ఖలీఫా అవ్వల్ కూడ ఇబ్రాహీమ్ అధమ్ అని, నేను కూడ ఇబ్రాహీమ్ అని నాకు తెలుపబడెను.

మరల వారిట్లనిరి. దీని గురించి ఐదవ సాక్ష్యము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి చెందక ముందు కొద్ది కాలము క్రితం అల్లాహ్ తఆలా తరపున నాకు లభించినది. నేనొకసారి స్వప్నములో ఇట్లు చూచితిని. ఒక గంట మ్రోగినది. రాగి కటోరా మరో వస్తువుతో తగిలినప్పుడు ఏర్పడే శబ్దము టన్ అను ధ్వని వచ్చినది. కాని అదెంత మధుర, మనోహరమైనదై యుండెననగా ప్రపంచ సంగీతములోని ఆనందము మొత్తం అందులో నింపబడినట్లు అనిపించెను. ఈ ధ్వని పెరుగుచు క్రమేణ వాతావరణమంతా వ్యాపించి ఒక రూపము దాల్చుకున్నది. అనంతరం ఈ రూపములో ఒక చిత్రము ఏర్పడినది. అదొక అతి అందమైన వ్యక్తిది. అనంతరం ఈ చిత్రము కదలడం మొదలయ్యెను. కొద్ది సమయము తరువాత ఆ వ్యక్తి ఎగిరి నా ముందుకు వచ్చెను. వారొక దేవదూత అని నేను వారి గురించి భావించుచున్నాను. రా నేను ఫాతిహా అధ్యాయము నేర్పుతానని అతడు నాతో అనెను. అతడు నాకు ఫాతిహా అధ్యాయము నేర్పడం మొదలు పెట్టెను. اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ విశ్లేషణ మొదలు పెట్టే ముందు నేటి వరకు గడిచిన విశ్లేషకులు مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ వరకు వ్రాశారు. కాని నేను నీకు దీని తరువాతి విశ్లేషణ నేర్పించుచున్నానని అతడనెను. ఫాతిహా విశ్లేషణ మొత్తం అతడు నాకు నేర్పెను. నేను నిద్ర లేవగా స్వప్నములో ఆ దేవదూత నేర్పిన కొన్ని విషయములు నాకు గుర్తుండెను. కాని నేను వాటిని వ్రాసుకోలేదు. తరువాత నేను స్వయముగా వాటిని మరచిపోయాను. ఉదయం నా స్వప్నము గురించి నేను హజ్రత్ ఖలీఫా అవ్వల్‌కు తెలిపి నిద్ర లేవగానే దేవదూత నాకు నేర్పిన కొన్ని విషయములు గుర్తుండెను. కాని ఉదయం నాకు గుర్తు లేవని నేను మరచిపోయానని కూడ తెలిపినాను. నీవు ఇంత విద్యను వృధా చేసినావు, వాటిని నీవు వ్రాసుకోనుంటివని హజ్రత్ ఖలీఫా అవ్వల్ కోపగించుకొనిరి. ఆ రోజు తరువాత నేటి వరకు ఫాతిహా అధ్యాయము గురించి నాకు అల్లాహ్ తఆలా సదా క్రొత్త విషయములు నేర్పుచున్నాడు. ఈ స్వప్న అసలు భావమేమనగా నా అంతర శక్తులలోనే ఫాతిహా విద్య ప్రత్యేకముగా ఖుర్‌ఆన్ భావము సాధారణంగా పెట్టబడెను. అది సమయానుసారము అంతర దైవవాణి ద్వారా వెలువడుచుండును. జమాఅత్‌లో విభేదము ఏర్పడినప్పుడు لَنُمَزِّقَنَّهُمۡ మేము వారిని ముక్కలు ముక్కలుగా చేయుదుమని అల్లాహ్ తఆలా నాకు దైవవాణి చేసి చెప్పెను. అప్పుడు వారు తమను తాము 95 శాతం అని సంకలు కొట్టుకునేవారు. కానిప్పుడు ఈ భవిష్యవాణి ప్రకారము అల్లాహ్ తఆలా వారిని ముక్కలు ముక్కలు చేశాడు. ఖ్వాజా కమాలుద్దీన్ గారు తమ మరణము కంటే ముందు మా గురించి మిర్జా మహ్మూద్ ప్రచురించిన భవిష్యవాణి మొత్తం పూర్తి అయినది, మేము వాస్తవముగా ముక్కలు ముక్కలైనామని వ్రాసిరి.

మరల వారిట్లనిరి. ముస్లిహ్ మౌవూద్ అల్లాహ్ తఆలా ఆత్మతో సత్కరించుబడుదురను ఈ భవిష్యవాణిని అల్లాహ్ తఆలా తన పరోక్షమును తెలిపి అనేకసార్లు పూర్తి చేశాడు. అల్లాహ్ తఆలా నా ద్వారా పూర్తి చేసిన సంకేతములివి. భవిష్యవాణి చాలా పెద్దది. రాబోవు రోజులలో ఈ భవిష్యవాణి గురించి సభలు కూడ జరుగును. ఎమ్.టి.ఏ. కార్యక్రమాలు కూడ ప్రసారమగును. జమాఅత్ సభ్యులు అధికాధికముగా ఇందులో పాల్గొనవలెను. తద్వారా ఈ భవిష్యవాణి గురించి లోతైన అవగాహన కలుగును. ఈ బవిష్యవాణిలో అనేక సంకేతములు గలవు. అవి చాలా గొప్పగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ద్వారా పూర్తి అయినవి. ☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

....................................................................

....................................................................

....................................................................